**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 29, 2019.**

విద్యతో ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని,విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు వస్తుందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ లో ఆదిత్య ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మసి నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి దడాల హరి చరణికి ఆర్ధిక సహాయంగా రూ.52,518/- రూపాయలు చెక్కును కలక్టరుకు అందజేసారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యతనిచ్చిందని, పేద వారికి ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ఇచ్చి ఉచిత విద్యను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులకు మధ్యహ్నా భోజనం, దుస్తులు,పుస్తకాలు ఇచ్చి విద్యను ప్రోత్సహిస్తుందన్నారు. అదే విధంగా ప్రతి శనివారం నో స్కూలు బ్యాగ్ ను అమలు చేస్తుందని కలక్టర్ తెలిపారు. హరిచరణి పేదస్థితిలో ఉన్నానని, ఫీజు కట్టలేనందున కాలేజీ యాజమాన్యం ఇబ్బంది పెడుతుందని కలక్టరుకు స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని అందజేసింది. దీని పై జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి స్పందిస్తూ ప్రోజెక్ట్ డైరెక్టరు, డి.ఆర్.డి.ఏ.ను జిల్లా మహిళా సమాఖ్య ఇంటరెస్ట్ నిధుల నుండి ఆర్ధిక సహాయం అందజేయవల్సిందిగా ఆదేశించియున్నారు. జిల్లా మహిళా సమాఖ్యను సక్రమంగా నిర్వహించి వచ్చే వడ్డీ పది మందికి సహాయపడేలా చర్యలు చేపట్టాలని, రికార్డులను ఖచ్చితంగా నిర్వహించాలని సంబంధిత సమాఖ్య అధ్యక్షురాలును కలక్టర్ ఆదేశించారు. కలక్టర్ ఆదేశాల మేరకు మహిళా సమాఖ్య రూ.52,518/- రూపాయల చెక్కును హరి చరణి విద్య కొరకు అధ్యక్ష, సెక్రటరీలు కలక్టరు చేతుల మీదుగా సదరు విద్యార్థికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పిడి ఎన్.మధుసూదనరావు , జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పి.శాంత కుమారి, సెక్రటరి కె.మరియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )